
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 16 | ఆగస్టు | 2026 | పేజీలు: 08




# అవినీతికి తావివ్వట్లే

స్మార్ట్ కార్డులతో పారదర్శకత

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

2



# పేదింటికి ఆహార భద్రత



- స్మార్ట్ కార్డులతో పేద కుటుంబాలకు భరోసా
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు
- 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ
- ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా లభిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని కుల మత ప్రాంతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. బ్రిటిష్ పాలనలో శతాబ్దాల పాటు బానిసలుగా జీవించిన భారతీయులు స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేశారని 1885లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భవించిన అనంతరం బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో పోరాట యోధులు ప్రాణత్యాగం చేశారని మరెందరో దశాబ్దాల పాటు జైళ్లలో గడిపారని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిందని ప్రజలు తమ ..మిగతా 2లో

# ప్రతిష్ఠాత్మకంగా స్మార్ట్ రేషన్ కార్డులు

కార్డుల పంపిణీతో పేద కుటుంబాలకు భరోసా

గత పదేళ్లలో సంక్షేమానికి తావివ్వలే

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ ..మిగతా 2లో



# నెరవేరిన సొంతింటి స్వప్నం

గొల్లగూడలో 552 డబుల్ ఇండ్ల పంపిణీ

పేదింటి ఆత్మగౌరవం ఇల్లు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అనంతరం నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ ప్రాంతంలో నిర్మించిన ..మిగతా 2లో

# తుంగతుర్తికి గోదావరి జలాలు

రూ.2,392 కోట్లతో పేటకు సాగు నీరు

మూడు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన

దేవాదుల ప్రాజెక్టు పూర్తికే అత్యంత ప్రాధాన్యం

మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు సాగునీటి ప్రయోజనం చేకూర్చే దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో కార్యరూపంలోకి తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర నీటి ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## ప్రతిష్ఠాత్మకంగా స్మార్ట్ రేషన్ కార్డులు

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ,జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పేదలకు కొత్త రేషన్ కార్డులు, ఇళ్లు, సంక్షేమ పథకాలు అందిన పరిస్థితి ఏమిటో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. రేషన్ కార్డులు లేక అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు అందించడం సంతోషకరమైన విషయమని అన్నారు. కొత్త రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువవుతాయని చెప్పారు.రేషన్ కార్డుపై ముఖ్యమంత్రి ఫొటోపై కొందరు రాజకీయ విమర్శలు చేయడాన్ని ఎమ్మెల్యేలు తప్పుబట్టారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వాన్ని గుర్తు చేసుకోవడంలో తప్పేమీ లేదన్నారు. గత పదేళ్లలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలు ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే అనేక హామీలను అమలు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ రవి, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన సొంతింటి స్వప్నం

**మొదటి పేజీ తరువాయి...**

552 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించడమే కాకుండా, లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు. అంతేకాక అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులందరికీ ఇంటి కేటాయింపు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 552 మంది లబ్ధిదారులకు ప్రతి కుటుంబానికి ఇంటి అవసరాల కోసం రూ.10 వేల చొప్పున తన సొంత నిధులతో ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలివేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మరమ్మతులు చేయించి పేదలకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇళ్లతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీ, నీటి కనెక్షన్లు వంటి మౌలిక వసతులను కూడా కల్పించామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకి లాల్ రాజ్ కుమార్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ పరుశురాం, స్థానిక కార్పొరేటర్ జ్ఞానేశ్వరి మాజీ జెడ్పిసి గుమ్మల మోహన్ రెడ్డి. గృహ నిర్మాణ అధికారి డి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తికి గోదావరి జలాలు

**మొదటి పేజీ తరువాయి...**

పౌరుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా దేవాదుల ఫేజ్--6 ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి, సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజక వర్గానికి గోదావరి జలాలను తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మంత్రి ప్రసంగించారు. వర్షపాతం,స్థానిక జల వనరులు,సీజనల్ నీటి లభ్యతపై ఎక్కువగా ఆధారపడే తుంగతుర్తి ప్రాంతానికి దేవాదుల ద్వారా గోదావరి జలాలు చేరితే సాగునీటి రంగంలో గణనీయమైన మార్పు వస్తుందని మంత్రి పేర్కొన్నారు.

దేవాదుల జలాలను సూర్యాపేట జిల్లా సాగునీటి వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా జిల్లా మొత్తానికి జల భద్రత మరింత బలోపేతశీ అవుతుందని చెప్పారు.కృష్ణా బేసిన్ వ్యవస్థలు,స్థానిక ప్రాజెక్టుల ద్వారా లభించే సాగునీటికి గోదావరి జలాలు అదనపు బలంగా నిలుస్తాయని వివరించారు.జిల్లాలో ప్రస్తుతం సుమారు 5.82 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని మంత్రి తెలిపారు.

# పేదింటికి ఆహార భద్రత

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వాలను తామే ఎన్నుకుంటూ స్వేచ్ఛగా జీవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని పౌరులకు రేషన్ కార్డుల ద్వారా కొత్తగా అదనంగా డిజిటల్ కార్డులను అందజేసి ఎటువంటి ఆహార కొరత లేకుండా ప్రజలకందరికీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1,06,28,092 కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని, 3.42 కోట్లకు పైగా లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మార్కెట్‌లో కిలో సన్నబియ్యం ధర రూ.55 వరకు ఉన్నప్పటికీ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ పేదలకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సన్నబియ్యం పంపిణీ చేయకుండా దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కొత్త లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన ఆధారమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని కొత్త రేషన్ కార్డు పొందిన కుటుంబాలు కూడా ఆరోగ్యశ్రీ ప్రయోజనం పొందుతాయని అన్నారు.రేషన్ కార్డుల ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రూ.500 కే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు.



ప్రజా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని ప్రభుత్వంలోని ప్రతి రూపాయిని పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.10,700 కోట్లు చెల్లించామని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు ఇందిరమ్మ చీరలు పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 4,72,267 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. సన్నబియ్యం పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందని ప్రస్తుతం ప్రతి కుటుంబానికి నెలకు సుమారు రూ.2,500 నుంచి రూ.3,000 వరకు ఆదా అవుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ మరింత పారదర్శకంగా సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి తావివ్వట్లే

**స్మార్ట్ కార్డులతో పారదర్శకత**

**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి**

**రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మహబూబ్ నగర్ ,అక్షిత ప్రతినిధి :** ఇకపై రేషన్ పంపిణీ వ్యవస్థ మరింత సులభతరం కానున్నదని, అత్యంత పారదర్శకంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా రేషన్ పంపిణీ వ్యవస్థకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తాతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కోటీ ఐదు లక్షల స్మార్ట్ కొత్త రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలిపారు. కొత్తగా కుటుంబ



సభ్యుల పేర్లను చేర్చడం ద్వారా అదనంగా సన్నబియ్యం అందించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో కొత్తగా మంజూరు చేసిన కార్డులతో కలిపి మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 2,79,523 కు చేరిందన్నారు. వీటితో 9,61,377 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు.

**డిజిటల్ రేషన్ కార్డులతో పారదర్శకత**

సాంకేతికతను వినియోగించుకుని రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చినట్లు మంత్రి తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల్లో మార్పులు, కొత్త సభ్యుల చేరిక, వివాహం అనంతరం పేర్ల మార్పు వంటి ప్రక్రియలను మరింత సులభతరం చేయడమే స్మార్ట్ రేషన్ కార్డుల ప్రధాన ఉద్దేశమన్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను మాత్రం ఆపడం లేదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని పిల్లలు జ్ఞానాన్ని పెంపొందించుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, స్వయం సమృద్ధి కోసం మహిళా సంఘాలు, రైతు సంఘాలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మేయర్ జి. మమత, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ మూడావత్ బాలకోటి, డి. ఎస్.సి.ఓ గంప శ్రీనివాస్, జిల్లా అధికారులు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శనివారం ఉదయం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,........ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

నాగర్ కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతులు తదితర రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందిస్తూ పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలు, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

వందేమాతరం గీతాలు ఆలపించిన విద్యార్థినులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారికి నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేశారు. విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారి పేర్లను అడిగి తెలుసుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా ఫోటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవసహాయం, డీఆర్వో పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి**

**మానకొండూర్ అక్షిత న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో శనివారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. వారి ఆశయాలను



కొనసాగించడమే మనందరి బాధ్యత. స్వాతంత్ర్య స్ఫూర్తితో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అందరం ఐక్యంగా పనిచేయాలి" అని అన్నారు.' 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారతలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి పౌరుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలి" అని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, పొన్నాల సంపత్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, ఎల్ఎండీ కాలనీ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సౌకర్యానికి ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు టీవీ అందజేత

**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 15:** బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూడూరు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్టుల సౌకర్యార్థం ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు టీవీని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రెస్ క్లబ్‌కు టీవీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. పాత్రికేయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రెస్ క్లబ్‌లలో మెరుగైన సౌకర్యాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల సౌకర్యార్థం ఉప్పల్ ప్రెస్



క్లబ్‌కు టీవీని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్‌లో అందుబాటులోకి వచ్చిన టీవీ ద్వారా వార్తలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని జర్నలిస్టులు ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. టీవీ అందజేసినందుకు ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి, బీఆర్ఎస్ నాయకులు పూడూరు జితేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్, ఆగస్టు 15, అక్షిత న్యూస్:** జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిలలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

**జాతీయ జెండా ను ఎగురవేసిన పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మండలం సోమశిల ప్రముఖ పర్యాటక కేంద్రమైన సోమశిల బోటింగ్ పాయింట్ వద్ద 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వచ్చిన టూరిస్టులకు స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోమశిల గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, రామకృష్ణ, టూరిజం బోటింగ్ యూనిట్ ఇంచార్జ్ ప్రేమ్ కుమార్, సింపుల్ వాటర్ స్పోర్ట్స్ బోటింగ్ ఇంచార్జ్ రాము, టూరిజం ఉద్యోగులు చిన్న, మహేష్, వినోద్, రాంచందర్, ఫయాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత




**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశా రు.స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను సుమరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, నేతాజీ యువజన సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 15: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధి, సమగ్ర ప్రగతి కోసం ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం, మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. యువత దేశభక్తి, సేవాభావంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజల ఐక్యత, సమైక్యతే దేశ బలమని, కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి చెందిన, సుస్థిరమైన భారతదేశ నిర్మాణం కోసం ప్రజలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని దేశభక్తిని చాటారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ వర్ణాలతో విద్యార్థుల సందడి.. దేశభక్తి చాటిన నృత్య ప్రదర్శన



ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 15: ఉప్పల్‌లోని ప్రజ్ఞాన్ ది స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలకు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. త్రివర్ణ పతాకాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక దుస్తులు ధరించిన విద్యార్థులు ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. 5వ తరగతి విద్యార్థి బొమ్మ సాత్విక్ నాయకత్వంలో విద్యార్థులు సమన్వయంతో చేసిన నృత్య ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. విద్యార్థుల ప్రదర్శనలో దేశభక్తి, ఐక్యత, జాతీయ స్ఫూర్తి ప్రతిబింబించడంతో కార్యక్రమానికి హాజరైన వారు అభినందించారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఉపాధ్యాయులు అరుణ, నళిని, ఎలిజబెత్, సువర్ణ, శ్రావంతి, రోజా, నవనీత, నాగమణి తదితరులు విద్యార్థుల ప్రదర్శనలను అభినందించారు. నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులతో పాటు 5వ తరగతి విద్యార్థి నాయకుడు బొమ్మ సాత్విక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## గడ్డంపల్లి గ్రామంలో 80వ. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్**



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గడ్డంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఐకమత్యం, పరిశుభ్రత, శాంతి మరియు ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## మండల మహిళా సమైక్య వద్ద స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి**



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: లింగాల మండల కేంద్రంలో మహిళా సమైక్య భవనం దగ్గర మహిళా సమైక్య అధ్యక్షురాలు అతినారపు సరస్వతి 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల గురించి వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య ఏపీఎం విజయ. సీసీలు రూప్ సింగ్, చందు. మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు అవమానం..

**చినిగిన జెండాతో దేశానికి అవమానం**

**ఆర్అండ్‌బీ కార్యాలయం వద్ద ఘటనపై టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ పజల్ బేగ్ ఆగ్రహం**



రామన్నపేట, అక్షిత ప్రతినిధి: రామన్నపేట మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయకుండా, కేవలం మహాత్మా గాంధీ చిత్రపటానికి మాత్రమే మాల వేసి కార్యక్రమం నిర్వహించడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎండీ పజల్ బేగ్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు తగిన గౌరవం ఇవ్వకపోవడం ఆయనను అవమానించడమేనని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా రామన్నపేట గ్రంథాలయం వద్ద చినిగిన జాతీయ జెండాను ఎగురవేయడం తీవ్ర అభ్యంతరకరమని పజల్ బేగ్ అన్నారు. జాతీయ జెండాకు అత్యంత గౌరవం ఇవ్వాల్సిన సమయంలో చినిగిన జెండాను ఎగురవేయడం దేశ గౌరవాన్ని దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు."ఇదేనా మన దేశానికి మీరు ఇస్తున్న గౌరవం? జాతీయ జెండా, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎండీ పజల్ బేగ్ డిమాండ్ చేశారు

## లింగాల మేజర్ గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య**



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు లింగాల మేజర్ గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో సర్పంచి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశభక్తి, ఐక్యత, సోదరభావంతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగురవేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత విష్ణువర్ధన్ రెడ్డి**



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : హనుమకొండ పట్టణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత విష్ణువర్ధన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ ఆటో డ్రైవర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారి మేయర్ హోదాలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో కొలగాని శ్రీనివాస్

**మేయర్ క్యాంపు కార్యాలయం, నగరపాలక సంస్థలో జాతీయ పతాకావిష్కరణ**

**పరేడ్ గ్రౌండ్ అధికారిక వేడుకల్లో పాల్గొన్న నగర ప్రథమ పౌరుడు**

**వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగర మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా నగర ప్రథమ పౌరుడి హోదాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. శనివారం ఉదయం మేయర్ క్యాంపు కార్యాలయం మరియు కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన, అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

ఉదయం 7 గంటలకు మేయర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేయర్ కొలగాని శ్రీనివాస్, జాతీయ గీతాలాపన అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి త్యాగాలకు ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఉదయం 8:30 గంటలకు కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నగర ప్రథమ పౌరుడిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, "కరీంనగర్ నగర మేయర్‌గా తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం నాకు ఎంతో గర్వకారణం. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాం" అని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత భారత్'గా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

"వికసిత భారత్ 2047 లక్ష్యం కేవలం ప్రభుత్వాల లక్ష్యం మాత్రమే కాదు; ప్రతి పౌరుడి సంకల్పం కావాలి. దేశ అభివృద్ధిలో నగరాలు కీలక పాత్ర పోషిస్తాయి. పరిశుభ్రత, మౌలిక వసతులు, ఆధునిక పట్టణాభివృద్ధి, ప్రజా సంక్షేమ రంగాల్లో కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని మేయర్ స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుంచుకుంటూ దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.

అనంతరం ఉదయం 9:30 గంటలకు కరీంనగర్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. జాతీయ పతాకానికి గౌరవ వందనం చేసి, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వాములయ్యారు.

మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నగర ప్రథమ పౌరుడి హోదాలో జరుపుకోవడం తనకు ప్రత్యేకమైన, చిరస్మరణీయమైన సందర్భంగా భావిస్తున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ అధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**80 మీటర్ల జాతీయ జెండాతో దేశభక్తి చాటిన ప్రజలు**

**పాల్గొన్న జీడబ్ల్యూఎంసి 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్**




**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తి, జాతీయ ఐక్యత, త్రివర్ణ పతాకంపై గౌరవాన్ని ప్రజల్లో మరింత పెంపొందించాలనే సంకల్పంతో 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.



వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో 80 మీటర్ల భారీ జాతీయ జెండాను చేతబూని యువత, విద్యార్థులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగగా, 80 మీటర్ల జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా డా. దాస్యం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ, మన జాతీయ జెండా కేవలం ఒక పతాకం కాదని.. అది మన స్వాతంత్ర్యానికి, దేశ గౌరవానికి, జాతీయ ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, యువతలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు గత ఐదు సంవత్సరాలుగా ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న యువత, విద్యార్థులు, మహిళలు, స్థానిక ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నకార్పమూల గ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**గ్రామ సర్పంచ్ పర్వీన్ బేగం, సలీం**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని చిన్న కార్పాముల గ్రామంలో గ్రామ సర్పంచ్ పర్వీన్ బేగం,సలీం ఆధ్వర్యంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల గురించి వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృంద, తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కాశీ బుగ్గ, అక్షిత న్యూస్ :** కాశీ బుగ్గ 20 వ డివిజన్ ముదిరాజు వీధి లో 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు కొడారి మల్లయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించారు. కొడారి సుధాకర్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే మన స్వాతంత్ర్యం అని అందరూ కలిసి మెలసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కొడారి రవి, రాం పెల్లి శ్రీనివాసాచారి,కోమటి కిషోర్, ఉపేందర్ , గుండ్రరాజు ,కొడారి రాజు , భరత్ , సుమన్ , పల్లె వేణు, అమర్, సాయిరాం ,భరత్, సుమన్, మణికంఠ ,పవన్, జయవర్ధన్, సిద్ధార్థ, సాధన హై స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల విద్యుత్ ఏ ఈ అప్పలనాయుడుకి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండలంలో విద్యుత్ శాఖలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో అంకితభావంతో పని చేస్తున్న విద్యుత్ శాఖ ఏఈ అప్పలనాయుడు ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ శాఖ పరంగా రాత్రి పగళ్ళు ఎప్పుడు రైతులు కాల్ చేసినా వెంటనే వారు రెస్పాండ్ కావడం మరియు ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడం జరిగింది. అందులో భాగంగా జిల్లాస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం 80 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా లింగాల మండల విద్యుత్ ఏఈ అప్పలనాయుడు కు తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి , పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ అప్పలనాయుడు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావం తో పనిచేసి నందుకు జిల్లాస్థాయి అధికారులు నన్ను గుర్తించడం చాలా గర్వకారణం. జిల్లా కలెక్టర్ కు మరియు. జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మాధవస్వామి నగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### విద్యార్థులకు నోటుబుక్కులు, అంగన్వాడీకి ఫ్యాన్ విరాళం

### సర్పంచ్ కంటే వెంకటస్వామి



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెంట్లవెల్లి మండలం మాధవస్వామి నగర్, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంటే వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రను గ్రామస్తులకు వివరించారు. పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ సొంత ఖర్చులతో నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి తన సొంత నిధులతో ఫ్యాన్‌ను విరాళంగా అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, చిన్నారుల సౌకర్యానికి తన వంతు సహకారం అందించిన సర్పంచ్ కంటే వెంకటస్వామి కి గ్రామస్తులు హర్షధ్వానాలతో అభినందించారు.

## కార్యాలయాలు, విద్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలల్లో శనివారం ఆగస్టు 15న 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ శాఖల అధిపతులు కార్యాలయ సిబ్బంది జాతీయ పతాకాలను ఆవిష్కరించి, వీర యోధులకు వందనం సమర్పించారు. చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, సింగిల్ విండో కార్యాలయంలో చింతల దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో వీరబాయి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఈఓ ముత్యాల నాగరాజు, పోలీస్ స్టేషన్లో సిఐ మన్మధకుమార్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్, తంగడపల్లి పిహెచ్సిలో మండల వైద్యాధికారి కాటంరాజు, చేనేత సహకార సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ విజిత, ఆదర్శ పాఠశాల కళాశాలలో శివ స్వరూప రాణి, కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ కంది భవాని , తూప్రాన్ పేట ఎంజేపీటీ పాఠశాల,కళాశాలలో బి.శిరీష రెడ్డి, ట్రినిటీ పాఠశాలలో పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బుజ్జిని మంజుల, అలాగే వివిధ గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు,మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలలో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయగీతం ఆలపించి అమరవీరులకు నివాళు లర్పించారు. దేశ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, దేశాభివృద్ధిలో ఉద్యోగుల బాధ్యతలను గుర్తు చేశారు.

# జడ్చర్లలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, అక్షిత న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై



ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జడ్చర్ల నియోజకవర్గంలో కొంతమంది అధికారులు అవినీతికి పాల్పడుతున్నారనే విషయాలు తన దృష్టికి వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. అధికారులు తమ పనితీరును మార్చుకుని ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని సూచించారు. అవినీతికి పాల్పడుతున్న అధికారుల తీరు మారకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జడ్చర్ల నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, అలాంటి పరిస్థితుల్లో అధికారులు అవినీతికి పాల్పడటం ఏమాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

పేద ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. ప్రజల భూ సమస్యలను పరిశీలించి, ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జడ్చర్ల నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, జడ్చర్లను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం పంద్రాగస్టు స్వాతంత్ర్య వేడుకలను కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలు, 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ.. ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభ్యున్నతి కోసం, భవిష్యత్తు తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉండి ముందుకు కొనసాగాలని తెలిపారు. . 'వికసిత్ భారత్' లక్ష్యంగా దేశం ముందుకెళ్తోందని, ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ జి. రమేష్, మాజీ ఎమ్మెల్యే శోభక్క, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు , 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, మీడియా సెల్ కన్వీనర్ లోకేశ్, ఉప్పర పల్లి శ్రీనివాస్ , కార్పొరేటర్లు, బిజెపి రాష్ట్ర ,జిల్లా నాయకులు కార్యకర్తలు ,వివిధ మోర్చా బాధ్యులు, మండల, నగర జోన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

"39వ డివిజన్లో జాతీయ జెండా ఎగరవేసిన కార్పొరేటర్ మాసం గణేష్" 39వ డివిజన్ గాంధీ చౌరస్తాలో జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ మాసం గణేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డివిజన్‌లో మొట్టమొదటిసారిగా జెండా ఎగరవేయడం తనకు జీవితంలో మరపురాని అనుభూతినిచ్చిందని కార్పొరేటర్ మాసం గణేష్ తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

"అశోక్ నగర్ లో స్వాతంత్ర వేడుకలు , బి ఎల్ వో లకు సన్మానం.

కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ గొట్టే ముక్కుల ఉమారాణి వెంకటరమణ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఇటీవల ఎస్ఐఆర్ విధులను అత్యంత సక్రమంగా నిర్వహించి, ఆ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవెల్ ఆఫీసర్లను ఈ వేదికపై ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు.

"బిజెపి నేత తోట సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు"

కరీంనగర్ పట్టణం 7 వ డివిజన్ హోసింగ్ బోర్డు కాలనీ లో కాంటెస్టెడ్ కార్పొరేటర్ , స్థానిక బిజెపి నేత తోట సాగర్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం హోసింగ్ బోర్డు కాలనీ ఇండోర్ స్టేడియంలో చేపట్టిన వన మహోత్సవం ప్రోగ్రామ్స్ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అడిషనల్ కమీషనర్ తో బీజేపీ నాయకులు తోట సాగర్ , కాలనీ పెద్దలు, బీజేపీ నాయకులు కలిసి మొక్కలు నాటారు.

# తిరుమలగిరిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తిరుమలగిరి అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల కేంద్రంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలు ఆవిష్కరించి మహానేతల త్యాగాలను స్మరించుకున్నారు.



### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ

తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాలని, స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్, మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్ నాయక్, నాయకులు మూలా అశోక్ రెడ్డి, దుంపల కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ గూగుల్ భాస్కర్ నాయక్, మాజీ ఎంపీపీ శోభారాణి, ఉప్పలయ్య, పత్తేపురం సుధాకర్, కందుకూరి లక్ష్మయ్య, బానోతు కిష్టు నాయక్,లోడే సాయి, సుధాకర్ నాయక్ గ్రామ నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశానికి అన్నం పెట్టే రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకరి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ హమాలీలు, వ్యవసాయ మార్కెట్ కమిషన్ దారులు, మార్కెట్ అధికారులు, మార్కెట్ సిబ్బందులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ కార్యాలయం

మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ సంకపల్లి రఘునందన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తోందని, పరిశుభ్రత, తాగునీరు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి తిరుమలగిరిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్, మున్సిపాలిటీ కమిషనర్ వెంకన్న, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బందిలు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇతర ప్రముఖ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు

తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గుత్త వెంకటరెడ్డి జండా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లాజర్ జండా ఆవిష్కరించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు దామేర శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు.

### గ్రామ పంచాయతీలలో జాతీయ పతాక ఆవిష్కరణలు మరియు స్వాతంత్ర్య వేడుకల విశేషాలు

మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలలో కూడా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో జాతి ఐక్యతను, దేశభక్తిని చాటుతూ సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, పల్లెల అభివృద్ధి జరిగితేనే దేశం నిజమైన స్వాతంత్ర్య ఫలాలను అందుకుంటుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి. ప్రతి గ్రామంలోనూ గ్రామస్తులు, యువకులు ఉత్సాహంగా పాలుపంచుకుని స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ క్రమంలో తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు జండా ఆవిష్కరణ చేశారు: తాటిపాముల గ్రామ సర్పంచ్ కిషన్ , తొండ గ్రామ సర్పంచ్ భాషమల్ల స్వాతి భాస్కర్ , గుండెపూరి గ్రామ సర్పంచ్ కొమ్ము సోమన్న , వెలిశాల గ్రామ సర్పంచ్ కుమ్మం మంజుల సతీష్ గౌడ్ , మర్రికుంట తండా గ్రామ సర్పంచ్ బానోతు రోజా లక్ష్మణ్ నాయక్ , సిద్ది సముద్రం గ్రామ సర్పంచ్ ధరవత్ సుజాత రాజశేఖర్ , కన్నారెడ్డి కుంట తండా గ్రామ సర్పంచ్ భగవాన్ నాయక్ , కోక్య నాయక్ తండా గ్రామ సర్పంచ్ గుగులోతు ప్రేమ్ ప్రసాద్ , రాఘవ పురం గ్రామ సర్పంచ్ దారావత్ చిరంజీవి నాయక్ , జాలాల్ పురం గ్రామ సర్పంచ్ బెట్టాం రాజు , కొట్య నాయక్ తండా గ్రామ సర్పంచ్ ధరవత్ రామోజీ నాయక్ , రాజా నాయక్ తండా గ్రామ సర్పంచ్ భూక్యా బిచ్చు నాయక్ , బండ్ల పల్లి గ్రామ సర్పంచ్ బర్ల వెంకన్న , చింతల కుంట గ్రామ సర్పంచ్ జాటోతూ రవి నాయక్ , మామిడాల గ్రామ సర్పంచ్ బొద్దు సైదులు జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీలో ఉన్న కార్యదర్శులు, ఉపసర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచంలోని ఎన్నో దేశాలకు ఆదర్శనీయమని మరియు మార్గదర్శకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించినటువంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భరతమాత మరియు గాంధీజీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. భారతదేశం లో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో, మౌళిక సదుపాయాలలో ముందంజలో నిలుస్తున్నదని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని మరియు వాటిని సాధించి సమాజంలో అత్యుత్తమ ఖ్యాతిని సొంతం చేసుకోవాలని వారు సూచించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశ అభివృద్ధికి




ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నారని మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుందని మరియు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నదని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థలు సైతం ప్రతి సంవత్సరం రెట్టింపు ఫలితాలు సాధిస్తున్నదని మరియు ప్రముఖ విద్యాసంస్థల్లో విద్యార్థులు సీట్లను సాధిస్తూ అల్ఫోర్స్ ఖ్యాతిని రెట్టింపు చేస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా భిన్నత్వంలో ఏకత్వం, పిరమిడ్స్, జాతీయ నాయకుల వేషధారణలు, తదితర నృత్య ప్రదర్శనలు ఆలోచింపజేసింది

అదేవిధంగా వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి పలు ప్రతిభా పాటవ పోటీలలో పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు మరియు శుభాకాంక్షలు తెలిపారు

ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 15వ బెటాలియన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** 15వ ప్రత్యేక పోలీసు పటాలము, బి.గంగారం, సత్తుపల్లి నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాలపు కమాండెంట్ యన్. పెద్దబాబు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కమాండెంట్ యన్. పెదబాబు మాట్లాడుతూ... ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వతంత్ర భారతదేశంలో జీవిస్తున్నామని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనుసైతంలెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు.స్వాతంత్ర్యసమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పటాలంలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది పిల్లలకు ముఖ్య అతిథి కమాండెంట్ యన్. పెద్దబాబు స్వీట్లు అందించి, వారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు ఆనందోత్సాహాలతో స్వీట్లు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పటాలపు సహాయ దళాధిపతి బి. వేణుగోపాల్ రెడ్డి,ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు,పటాలపు ఇతర అధికారులు,సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

### బోగారంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోగారం గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడటం వల్లే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. యువత విద్యలో రాణించి సమాజానికి, దేశానికి సేవ చేయాలని సూచించారు. అనంతరం బోగారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్మించిన స్టేజీని ప్రారంభించారు. దాతలు కూనూరు మాధవి--కూనూరు సాయికుమార్ గౌడ్ దంపతులు విద్యార్థుల సౌకర్యార్థం స్టేజీని నిర్మించి పాఠశాలకు అందించారు. విద్యార్థుల అవసరాల కోసం సేవాభావంతో స్టేజీ నిర్మించి అందించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డు సభ్యులు గోగు ప్రమీల రమేష్ యాదవ్, మేడి అంజనేయులు, నేరటి మానస సురేష్ యాదవ్, కడారి పావని పాపయ్య, వనం అండాలు, యాదగిరి, కనుక మల్లేష్, గోగు సురేష్ యాదవ్, సంఘ బంధం అధ్యక్షురాలు పబ్బు జ్యోతి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధా, పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీలత, రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జిల్లా మార్కండేయ, మాజీ ఎంపీటీసీ మేడి రామలింగం, వీవోఏ భోగ సంధ్య, అంగన్వాడీ టీచర్ బత్తుల వసంత తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఘనంగా నిర్వహించారు.

## ఖమ్మంలో టీజేఏ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిజేఏ అధ్యక్షులు జి నాగస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైక్యత ప్రజాస్వామ్య విలువలు స్వేచ్ఛా స్వాతంత్ర్య పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ స్టేట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ భుక్యా ఉపేందర్(సికె న్యూస్) జిల్లా అధ్యక్షులు జి . నాగస్వామి జిల్లా కార్యదర్శి మత్తి రామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ ఖాసీం( అక్షిత తెలుగు దినపత్రిక ) జిల్లా నాయకులు మహమ్మద్ రషీద్ వాసం రాజేంద్ర ప్రసాద్( హైదరాబాద్ మిర్రర్ ) మద్దెల చిన్ని రవికిరణ్ మహమ్మద్ పహాద్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఉత్తమ డ్రైవర్ అవార్డు అందుకున్న జానీమియా



**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం పరేడ్ గ్రౌండ్లో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిన్న ఘనంగా నిర్వహించారు. ఉత్తమ సేవలుఅందించినందుకు గాను రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్డిఓ శ్రీనివాసరావు కార్ డ్రైవర్ జానీమియా ఉత్తమ డ్రైవర్ గా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డ్రైవర్ జానీమియా ను పలువురు అభినందించారు.

## మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకెళదాం

### సర్పంచ్ మానస రాకేష్



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం కొత్తపేట గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మానస రాకేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానస రాకేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాలు ఆలపించి దేశభక్తిని చాటారు.

# కన్నుల పండుగగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం. శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, గేయాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ విప్ ఈ సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు.

వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎమ్మెల్యేలు కలిసి విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి, వారిని అభినందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శనను తిలకించి, స్టాళ్లను వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీస్ పరేడ్ అందరిని ఆకట్టుకుంది. జిల్లా మహిళా సంఘాలకు మంజూరైనటువంటి 50 కోట్ల రూపాయల విలువైన చెక్కులను వారికి అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఏఎస్పి సాయి కిరణ్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

### యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలోజాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వి.జగదీశ్వర్ గౌడ్ ..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించేలా మియాపూర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో మియాపూర్ మెయిన్ రోడ్డు టాకీ టౌన్ కూడలి వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీ.పి.సి.సి. జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈసందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించిన ప్రత్యేక ఫ్లెక్స్ఈ వేడుకల్లో యలమంచి ఉదయ్ కిరణ్ ఫ్లెక్స్ టీమ్ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సృజనాత్మక ఫ్లెక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ కి అందజేస్తున్నట్టుగా రూపొందించిన వినూత్నమైన ఫ్లెక్స్ సందర్శకులు, స్థానిక ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సమానత్వం, సామాజిక న్యాయం, దేశభక్తి భావనలను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ ప్రదర్శనపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ ప్రాధాన్యతను ప్రత్యేకంగా చాటిచెప్పేలా ఈ సృజనాత్మక ఆలోచన నిలిచింది. ఈకార్యక్రమంలో ఆలపాటి శివాజీ, బాబ్జీ, కావూరి ప్రసాద్, యాదగిరి, గౌస్, గిరి, రవీందర్ రెడ్డి, రాంచందర్, రవి కుమార్, నరేందర్ మన్నె, విజయ్, రాజన్, గణేష్, అమరేందర్, రాంబాబు, నాని, నాయుడు, శ్రీరామ్, కామినేని వాసు, రామకృష్ణ, నవీన్, కార్తీక్, సుబ్బు, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, రాధాకృష్ణ, నాగసాయి, శివ, రాజేష్, సతీష్ రెడ్డి, తాహిర్, సందీప్, గోపి, సాయి, గురువులు, రాహుల్, శ్రీనివాసు, వెంకటేశ్వర రావు, సీనియర్ సిటిజన్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, విద్యార్థులు, యువ నాయకులు, జి హెచ్ ఎం సి సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ఈరోజు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ భావం, దేశభక్తి ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు జిల్లా పోలీసు కార్యాలయంలో, ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీసు అధికారులు, సిబ్బంది జాతీయ జెండా ను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఏఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సురక్షితమైన, శాంతియుతమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలు మరియు బాలల భద్రత, నేరాల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు ప్రధాన బలమని, ఆ విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి పోలీసు ఉద్యోగి క్రమశిక్షణ, అంకితభావం, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఏఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం పోలీసు అధికారులు మరియు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎం.డి. యూనస్ అలీ, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, మల్లేష్, ఆర్ఐలు రామ్‌నిరంజన్, త్రిపాల్, శేఖర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.